18. **12-10-2009** : హైదరాబాదులో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రేమానంద్ సంస్మరణ సభ. మా.వి.వే. సభ్యుల హాజరు.

19. **24-11-2009** : కర్నూలు జిల్లా కలెక్టర్ వద్దకు శాంభవి ఉదంతంపై సమాలోచనకు పయనం. మా.వి.వే. నుంచి కె.వి.ఆర్., జె.వి.వి. నుంచి రామబ్రహ్మం, ఐ.హెచ్.ఇ.యు. బాబు హాజరు.

20. **26,27-12-2009** : చెన్నైలో ఫిరా మహాసభలు. మా.వి.వే. నుంచి విక్రమ్, స్వరాజ్యలక్ష్మి, కె.వి.ఆర్., సాంబశివరావు, వెంకటస్వామి, పోచన్న, సత్తెయ్య, తదితరుల హాజరు.

## 2010 సం॥లో...

21. **22-2-2010** : విజయనగరం జిల్లా కొమరాడ మండలం 'కుంతేసు' గ్రామంలో చిల్లంగి నెపంతో 4 కుటుంబాల బహిష్కరణ. విజ్ఞాన ప్రచార సభ. మా.వి.వే. నుంచి ఉమామహేశ్వరరావు హాజరు.

22. **26-9-2010** : హైదరాబాదులో బాణామతి నిర్మూలన ఐక్యవేదిక ఏర్పాటు. మా.వి.వే. నుంచి కె.వి.ఆర్., సాంబశివరావు హాజరు.

23. **28-9-2010** : బాణామతి హత్యలపై ప్రభుత్వం అత్యవసరంగా చర్యలు చేపట్టేలా ఆదేశాలివ్వమని కోరుతూ రాష్ట్ర మానవహక్కుల కమీషన్‌కు విజ్ఞాపన. కె.వి.ఆర్. హాజరు.

24. **2-10-2010** : హైద్రాబాద్ జీడిమెట్ల సమీపపు వెంకట్రామ్‌నగర్‌లో చేయూత శాఖ రక్తదాన శిబిరం. మా.వి.వే. నుండి డి.హనుమంతరావు పర్యవేక్షణ.

25. **10-10-2010** : హైదరాబాద్‌లో డి.జి.పి. అరవిందరావుతో బా.ని.ఐ.వే. సభ్యుల భేటి. మా.వి.వే. నుంచి కె.వి.ఆర్., సాంబశివరావు హాజరు.

26. **19-10-2010** : మహబూబ్‌నగర్ జిల్లా బల్మూర్ మండలం చెన్నారంలో బాణామతి పేర హత్య. బా.ని.ఐ.వే. పరిశీలక బృందంలో విక్రమ్, కె.వి.ఆర్.

27. **31-10-2010** : నల్లగొండ జిల్లా సూర్యాపేటలో బా.ని.ఐ.వే. ఆధ్వర్యంలో విద్యార్థులకు బాణామతిపై అవగాహనా సదస్సు. మా.వి.వే. నుంచి డి.హనుమంతరావు హాజరు.

28. **12-11-2010** : నల్లగొండ జిల్లా సూర్యాపేటలో 'బాణామతిపై సమరభేరి' భారీ బహిరంగసభ. మా.వి.వే. నుంచి కె.వి.ఆర్., డి.హనుమంతరావు, జిల్లా కార్యకర్తల హాజరు.

## నవతరం / అభ్యుదయ పెళ్లిళ్లు

మానవ వికాస వేదికకు అనుబంధంగావున్న 'నవతరం పెళ్లి వేదిక' కుల, మత, కట్నాలతో సంబంధంలేని పెళ్లిళ్లను ప్రోత్సహిస్తూ వాటిని 'నవతరం పెళ్లిళ్లు'గా పిలుస్తోంది. అలాంటి వాటిని నిర్వహిస్తోంది కూడా. ఈ మూడేళ్ళలో నిర్వహించిన పెళ్ళిళ్లను, అదేవిధంగా మా.వి.వే. మిత్రులుగా వున్నవారు జరిపిన పెళ్లిళ్లను (మా.వి.వే. హాజరైన వాటిని) క్రింద ఇస్తున్నాను.

| | | | |
|---|---|---|---|
| 1. | 17-2-2008 | శిల్ప-పవన్ కుమార్ పెళ్లి | నవతరం పెళ్లివేదిక నిర్వహణ - విశాఖపట్నం |
| 2. | 17-8-2008 | నీలిమ-నవతేజ పెళ్లి | నవతరం పెళ్లివేదిక నిర్వహణ - హైదరాబాద్ |
| 3. | 30-5-2010 | మానవత-శ్రీనివాస్ కార్తిక్ పెళ్లి | నవతరం పెళ్లివేదిక నిర్వహణ - హైదరాబాద్ |
| 4. | 08-3-2009 | దీప్తి -విజ్ఞాన్ ల పెళ్లి | పాలకొల్లు, ప.గోదావరి జిల్లా |
| 5. | 20-5-2009 | సమత-విమలాదిత్య పెళ్లి | సత్యాన్వేషణ మండలి నిర్వహణ-ఖమ్మం |
| 6. | 20-9-2009 | రవళి-సుజిత్ పెళ్లి | నిజామాబాద్ |
| 7. | 11-4-2010 | స్రవంతి-మిత్రజిత్ పెళ్లి | మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లా |

## 'చేయూత' సేవలు

2008లో జరిగిన 2వ రాష్ట్ర మహాసభల్లో మా.వి.వే. చేపట్టబోయే సేవా దాతృత్వ కార్యక్రమాలకోసం, 'చేయూత' అనే విభాగాన్ని ఏర్పాటు చేసుకున్న సంగతి మీకు తెల్సిందే. దానిని ఆం.ప్ర.హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్యగారు ప్రారంభించారు. ఆ తర్వాత ఆ విభాగం నిర్వహణ కోసం 9-3-2008లో విజయవాడలో ఒక స్టీరింగ్ కమిటీ ఏర్పాటయింది. దానికి కన్వీనర్: తుమ్మా భాస్కర్, కో-కన్వీనర్‌లు: ఎన్.స్వరాజ్యలక్ష్మి, యం.యస్.యన్.మూర్తి, సభ్యులుగా జ్యోతికుమార్, హేమలత, కుమారస్వామి, రాజ్‌కుమార్, జార్జి, విజయగోపాల్, నాదిర్షానక్వీ ఏర్పడ్డారు. సలహాదారులలో విక్రమ్, సాంబశివరావు, డా॥ వె.బానుప్రసాద్, డా॥ హరిప్రసాదరావు, వై.రాజా అశోక్, ఆర్.రవీంద్రనాథ్ ఠాగూర్, గోల్డెన్ రాజులువున్నారు. ఇంతమందితో ఏర్పడిన 'చేయూత' అనుకున్నంత స్థాయిలో పనిచేయలేకపోయింది. అందుకు నాకు తోచిన కారణాలు ఇవి.

1. సరైన పనివిధానాన్ని ఏర్పర్చుకోలేకపోవటం
2. దాతల నుంచి విరాళాల సేకరణలో విఫలం చెందటం
3. మా.వి.వే. కార్యక్రమాల్లో నిమగ్నమై, చేయూతను సరిగ్గా పట్టించుకోకపోవటం
4. చేయూతపై తగినంత అవగాహన, ఆసక్తి పెంచుకోలేకపోవటం.

ఈ లోపాలు వున్నప్పటికీ 'చేయూత' కొన్ని సేవలు అందించగల్గింది. అవి-

1. **2-9-2008** : మా.వి.వే. మిత్రుడు తలపనేని మురళీ (హైదరాబాద్) అనారోగ్యస్థితిలో వున్నప్పుడు రూ. 5000/- వైద్యఖర్చులకు